నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

# చిత్తడి నేలలు .. ప్రకృతి పరిరక్షణకు నెలవులు



గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

- 2024 జనవరి 31న భారత్‌కు చెందిన 5 ప్రాంతాలను రామ్‌సర్ సైట్స్‌గా గుర్తించారు.
- వీటితో భారతదేశంలో వీటిసంఖ్య 80కి చేరింది.
- కొత్తగా ప్రకటించిన 5 సైట్స్‌లో 2 ప్రాంతాలు తమిళనాడు, 3 ప్రాంతాలు కర్ణాటకకు చెందినవి.

1) అఘనాషిని ఎశ్చువరీ : కర్ణాటక
- విస్తీర్ణం: 48.01 చ.కి.మీ

2. అంకసముద్ర బర్డ్ కన్జర్వేషన్ రిజర్వ్ : కర్ణాటక
- విస్తీర్ణం: 0.9876 చ.కి.మీ.

3. మగడి కెరె కన్జర్వేషన్ రిజర్వ్ : కర్ణాటక
- విస్తీర్ణం : 0.5438 చ.కి.మీ.

4. కరైవెత్తి బర్డ్ శాంక్చువరీ : తమిళనాడు
- విస్తీర్ణం : 4.5372 చ.కి.మీ

5. లాంగ్‌వుడ్ షోలా రిజర్వ్ ఫారెస్ట్ : తమిళనాడు
- విస్తీర్ణం: 1.16007 చ.కి.మీ

- రామ్‌సర్ కన్వెన్షన్ సెక్రటరీ జనరల్ ముసోండా ముంబా భారత పర్యటనలో భాగంగా వీటి సర్టిఫికేట్‌లను ప్రదానం చేశారు.
- భారత్‌లో రామ్‌సర్ సైట్ల మొత్తం విస్తీర్ణం 1.33 మిలియన్ హెక్టార్లు.
- గత పది సంవత్సరాల్లో రామ్‌సర్ సైట్లు 26 నుంచి 30 కి పెరిగాయి. అందులో 38 సైట్లుగత మూడేళ్లలో చేర్చినవి.
- అంకసముద్రం శతాబ్దాల క్రితం మానవులు నిర్మించిన గ్రామీణ వ్యవసాయ చెరువు.
- అఘనాషిని నది, ఎశ్చువరీ వెనుక జలాలతో ఏర్పడినది.
- మగడికెర్ మానవ నిర్మిత చిత్తడి ప్రాంతం.
- కలైవెత్తి తమిళనాడులో అతిపెద్ద ఇన్‌లాండ్ చిత్తడి ప్రాంతం
- లాంగ్‌వుడ్ షోలా అటవీప్రాంత చిత్తడినేల

**చిత్తడి ప్రాంతం:**
- సంవత్సరం పొడవునా నీటితోనిండి ఉండే ప్రాంతాలను చిత్తడి ప్రాంతాలు అంటారు.

**ఉదా:** మంచినీటి, ఉప్పునీటి సరస్సులు
- దేశంలోని చిత్తడి నేలలు, మడ అడవులు, ప్రవాళ మృత్తికలు, బురద నేలల పరిరక్షణలో సహకారం అందించే లక్ష్యంతో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ కొత్తగా 2021 అక్టోబర్ 2న వెట్‌లాండ్స్ ఆఫ్ ఇండియా పోర్టల్‌ను ప్రారంభించింది.

## రామ్‌సర్ ఒప్పందం

- అంతర్జాతీయంగా చిత్తడి నేలలను పరిరక్షించడానికి యునెస్కో ఆధ్వర్యంలో 1971, ఫిబ్రవరి 2న ఇరాన్‌లోని రమ్‌సర్ నగరంలో ఒక అంతర్జాతీయ చిత్తడి నేల పరిరక్షణ సదస్సు జరిగింది.
- ఈ సదస్సులో 18 దేశాలు తీర్మానం మీద సంతకాలు చేశాయి.
- రామ్‌సర్ ఒప్పందం మీద సంతకం చేసిన తొలి దేశం : ఆస్ట్రేలియా (1974)
- రామ్‌సర్ ఒప్పందం కింద గుర్తించిన తొలి సైట్: కోబర్గ్ ద్వీపకల్పం (ఆస్ట్రేలియా-1974)
- రామ్‌సర్ ఒప్పందం అమల్లోకి వచ్చిన సంవత్సరం : 1975
- 1997 నుంచి ఫిబ్రవరి 2ను ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంగా పాటిస్తున్నారు.

**2024 ఇతి వృత్తం :** వెట్‌ల్యాండ్ అండ్ హ్యూమన్ వెల్ బీయింగ్.(Wetland and Human wellbeing)

## రామ్‌సర్ ఒప్పందంలో మూడు కీలక స్తంభాలు

1. చిత్తడి ప్రాంతాల తెలివైన వినియోగం
2. అంతర్జాతీయ కృషికోసం అర్హత కలిగిన చిత్తడి నేలలను రామ్‌సర్ సైట్లుగా గుర్తించడం.
3. అంతర్జాతీయంగా చిత్తడి ప్రాంతాల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయడం

## మాంట్రియక్స్ రికార్డ్ (Montreux Recard)

- అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన చిత్తడి నేలల జాబితాలోని వాటిలో పర్యావరణ మార్పుల వల్ల తీవ్రమైన ప్రతికూల ప్రభావాలకు గురయ్యే రామ్‌సర్ సైట్ల గురించి తెలియజేసే జాబితాను మాంట్రియక్స్ రికార్డ్ అంటారు.
- దీన్ని 1990లో రూపొందించారు. ఇది రామ్‌సర్ ఒప్పందంలో అంతర్భాగం.
- ప్రస్తుతం దీనిలో రామ్‌సర్ సైట్లను గుర్తించారు.
- మాంట్రియక్స్ రికార్డ్‌లో చేర్చిన భారత రామ్‌సర్ సైట్లు: 2

1. లోక్‌తక్ సరస్సు : మణిపూర్
2. కియోలాడియో జాతీయపార్క్ : రాజస్థాన్

**భారత్‌లో గుర్తించిన తొలి రామ్‌సర్ సైట్స్ : 2**
1) చిల్కా సరస్సు (ఒడిశా) (1-10-1981)
2) కియోలాడియా జాతీయ పార్క్ (రాజస్థాన్) (1-10-1981)

**భారత్‌లో అతిపెద్ద రామ్‌సర్ సైట్ :** సుందర్బన్స్ మడ అడవులు (పశ్చిమబెంగాల్) 1310 $K.M^2$

**అతి చిన్న రామ్‌సర్ సైట్ :** రేణుక వెట్‌ల్యాండ్ (0.2 స్వేర్ కిలోమీటర్స్)
- ఆంధ్రప్రదేశ్‌లో ఒకే ఒక్క రామ్‌సర్ సైట్ కలదు (కొల్లేరు సరస్సు 19-8-2002)

**ప్రపంచంలో అతిపెద్ద రామ్‌సర్‌సైట్**
- రియోనెగ్రో (బ్రెజిల్ 1,20,000 $K.M^2$),
- ఎంగిరి -తుంబా- మెయిన్ డోంబు (కాంగో) 60,000 $K.M^2$,
- క్వీన్ మౌద్ గల్ఫ్ (కెనడా) -60,000 $K.M^2$
- ప్రస్తుతం రామ్‌సర్ ఒప్పందంలో దేశాలు : 172
- రామ్‌సర్ సైట్లు కలిగిన దేశాలు: యూకే (175), మెక్సికో (142)
- రామ్‌సర్ సైట్ల కింద అత్యధిక సంరక్షణ ప్రాంతంలోని దేశం - బొలీవియా (1,48,000 $K.M^2$)
- 2022, ఆగస్టు 14న భారత్ నుంచి కొత్తగా 11 రామ్‌సర్ సైట్లు చేర్చారు.

1) తమిళనాడు -4 2) ఒడిశా -3
3) జమ్మూకశ్మీర్ -2
4) మహారాష్ట్ర :1
5) మధ్యప్రదేశ్ -1

---

1. విశ్వ సుందరి-2023 గురించి సరైన వాక్యమేది?
ఎ. ఇవి 71వ పోటీలు
బి. ఇవి ఎల్‌సాల్వెడార్‌లో జరిగాయి
సి. విజేతగా నికరాగ్వా దేశానికి చెందిన షెన్నీస్ పలాసియోస్ నిలిచింది
డి. ఈ పోటీల్లో భారతదేశం తరఫున శ్వేతా శారద పాల్గొన్నారు
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి

2. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన 'సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్' (SCSS) లో ఇటీవల చేసిన మార్పుల్లో లేనిదేది?
ఎ. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారు పొందిన ప్రయోజనాలు అందిన మూడు నెలల వరకు SCSSలో ఇన్వెస్ట్ చేయొచ్చు
బి. SCSSలో డిపాజిట్ చేసిన ఒక సంవత్సరంలోపు ఉపసంహరించుకొంటే మొత్తం నుంచి 2 శాతం రుసుము వసూలు చేస్తారు
సి. SCSSలో రూ.30 లక్షల వరకు డిపాజిట్ చేయొచ్చు
డి. SCSSపై ప్రస్తుతం వడ్డీ 8.2 శాతం
1) ఎ 2) బి 3) సి 4) డి

3. QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2024లో భారతదేశం నుంచి అత్యధికంగా 148 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి, అయితే టాప్-50లో భారతదేశం నుంచి చోటు దక్కించుకున్న సంస్థలేవి?
1) ఐఐటీ బొంబాయి, ఐఐటీ ఢిల్లీ
2) ఐఐటీ బొంబాయి, ఐఐటీ మద్రాసు
3) ఐఐఎస్‌సీ బెంగళూరు, ఐఐటీ బొంబాయి
4) ఐఐటీ మద్రాసు, ఐఐఎస్‌సీ బెంగళూరు

4. ఐక్యరాజ్య సమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ (UNESCO) ప్రపంచంలో 55 నగరాలను 'సృజనాత్మక నగరాల నెట్‌వర్క్'లో చేర్చింది. ఇందులో భారతదేశ నగరాలేవి?
1) సంగీత నగరం జాబితాలో కోజికోడ్
2) సాహిత్య నగరం జాబితాలో గ్వాలియర్
3) సాహిత్య నగరం జాబితాలో కోజికోడ్, సంగీత నగరం జాబితాలో గ్వాలియర్
4) సాహిత్య, సంగీత నగరం జాబితాలో కోజికోడ్

5. 2023 బాలన్ డీ ఓర్ అవార్డు గ్రహీత?
1) కిలియన్ ఎంబాపె
2) క్రిస్టియానో రొనాల్డో
3) జేవియర్ 4) లియోనల్ మెస్సీ

6. 'విజన్ ఇండియా @ 2047': '2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం' అనేది జాతీయ స్థాయి విజన్ ప్రణాళిక గురించి సరైనది?
ఎ. 2047 నాటికి భారతదేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం
బి. 2047 నాటికి భారతీయుల తలసరి ఆదాయం 18,000 నుంచి 20,000 డాలర్ల మధ్య ఉండాలి
సి. ఈ విజన్ డాక్యుమెంట్‌ను నీతి ఆయోగ్ రూపకల్పన చేస్తుంది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

7. 2023 భారత దాతృత్వ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన వారు వరుసగా?
1) శివ్‌నాడార్, అజీమ్ ప్రేమ్‌జీ, ముకేశ్ అంబానీ, నిఖిల్ కామత్, గౌతమ్ అదానీ
2) అజీమ్ ప్రేమ్‌జీ, శివ్‌నాడార్, నిఖిల్ కామత్, ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ
3) ముకేశ్ అంబానీ, శివ్‌నాడార్, అజీమ్ ప్రేమ్‌జీ, గౌతమ్ అదానీ, నిఖిల్ కామత్
4) శివ్‌నాడార్, ముకేశ్ అంబానీ, అజీమ్ ప్రేమ్‌జీ, నిఖిల్ కామత్, రతన్ టాటా

8. ఇటీవల 8వ వింతగా గుర్తించిన 'ఆంగ్‌కోర్ వాట్' ఏ దేశంలో ఉంది?
1) థాయిలాండ్ 2) కంబోడియా
3) మలేషియా 4) వియత్నాం

9. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమలు చేయనున్న 'హంగర్ ప్రాజెక్ట్'కు సహకరించడానికి అంగీకరించిన దేశం?
1) అమెరికా 2) స్వీడన్
3) నార్వే 4) సౌదీ అరేబియా

10. 2023, నవంబర్‌లో ఎర్రసముద్రంలో యెమెన్‌కు చెందిన హౌతీలు 'గెలాక్సీ లీడర్' అనే సరుకు రవాణా నౌకను హైజాక్ చేశారు. ఈ నౌక ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తుంది?
1) తుర్కియే నుంచి ఇరాన్
2) ఇరాన్ నుంచి ఇండియా
3) తుర్కియే నుంచి శ్రీలంక
4) తుర్కియే నుంచి ఇండియా

11. Enabling Communications On Real-time Environment (EN-CORE) పేరుతో కొత్త సాఫ్ట్‌వేర్‌ను తీసుకొచ్చినది?
1) భారత సుప్రీంకోర్టు
2) కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ
3) నీతి ఆయోగ్
4) కేంద్ర ఎన్నికల సంఘం

12. 'మిట్టీ కేఫ్' అనేది?
1) సుప్రీంకోర్టులో దివ్యాంగులు నడుపుతున్న కేఫ్
2) సుప్రీంకోర్టులో ఖైదీలు నడుపుతున్న కేఫ్
3) సుప్రీంకోర్టులో మహిళలు నడుపుతున్న కేఫ్
4) సుప్రీంకోర్టులో రోబోలతో నడిపిస్తున్న కేఫ్

13. హెన్లీ & పార్టనర్స్ విడుదల చేసిన అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టు దేశాల జాబితా-2024లో అగ్రస్థానం పొందిన దేశాలు వరుసగా (భారత్ ర్యాంకు 80)?
1) జపాన్, సింగపూర్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, నెదర్లాండ్స్
2) జపాన్, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, ఇటలీ
3) ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్
4) ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, డెన్మార్క్, జపాన్

14. దేశంలో మొదటి మంచు చిరుతల జనాభా గురించి సరికానిది?
ఎ. భారతదేశంలో మొత్తం మంచు చిరుతల సంఖ్య 718గా రికార్డు అయింది
బి. దేశంలో మొత్తం మంచు చిరుతలు ఆరు రాష్ట్రాల్లో/కేంద్రపాలిత ప్రాంతాల్లోనే ఉన్నాయి
సి. ఈ గణన ఐదేళ్ల పాటు జరిగింది
డి. ఈ గణనను స్నో లియోపార్డ్ పాపులేషన్ అసెస్‌మెంట్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు
1) ఎ 2) బి 3) సి 4) డి

15. 'The dart book' ను ఎందు కోసం ప్రారంభించి విడుదల చేశారు?
1) ఇంటి వద్దకే టెలికం సేవలు ఎలా పొందాలో
2) ఇంటి వద్ద ఆహార కల్తీని గుర్తించే పరీక్షలు
3) ఇంటి వద్దకే ప్రభుత్వం ఎలా సేవలు అందించిందో తెలపడం
4) ఇంటి వద్దే శిక్షణ పొంది ఉద్యోగాలు పొందడం

16. 2024, జనవరి 25న జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం (14వది) సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్లను చైతన్యపరిచేందుకు విడుదల చేసిన షార్ట్‌ఫిల్మ్ పేరు?
1) మై ఓట్ మై రైట్
2) మై ఓట్ మై జాబ్
3) మై ఓట్ మై ప్యాషన్
4) మై ఓట్ మై డ్యూటీ

17. 2024, జనవరి 24న అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించిన 2023 వార్షిక అవార్డుల్లో సరైన వాక్యం?
ఎ. ఐసీసీ పురుషుల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్- పాట్ కమ్మిన్స్
బి. ఐసీసీ పురుషుల వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్- విరాట్ కోహ్లీ
సి. ఐసీసీ మహిళల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్- నాట్ స్కివర్ బ్రంట్
డి. ఐసీసీ మహిళల వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్- చమరి ఆటపట్టు
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి

18. ఇటీవల డీఆర్‌డీవో విడుదల చేసిన దేశీయంగా తయారైన అసాల్ట్ రైఫిల్?
1) లక్ష్య 2) భారత్
3) ఉగ్రం 4) స్టార్ లైనర్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 1 | 4. 3 |
| 5. 4 | 6. 4 | 7. 1 | 8. 2 |
| 9. 3 | 10. 4 | 11. 4 | 12. 1 |
| 13. 3 | 14. 3 | 15. 2 | 16. 4 |
| 17. 1 | 18-3 | | |

తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187



నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

## ఐఐటీలో ఎంటెక్

**చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ఎంటెక్ ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- కోర్సు: ఎంటెక్ (రెగ్యులర్/స్పాన్సర్డ్)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 9
- వెబ్‌సైట్: http://mtechadm.iitm.ac.in

## బామర్ లారీలో..

**ప్రభుత్వ రంగ సంస్థ బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: సీనియర్ మేనేజర్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- విభాగాలు: ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, సేల్స్, ఇండస్ట్రియల్ సేల్స్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 29
- వెబ్‌సైట్: www.balmerlawrie.com

## ఎన్‌ఎఫ్‌ఎల్ లో...

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 18
- పోస్టులు: సీనియర్ మేనేజర్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, రాజభాష అధికారి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 22
- వెబ్‌సైట్: www.nationalfertilizers.com

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్.. పాలిటీ, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 1979లో పార్టీ ఫిరాయింపు చట్టాన్ని రూపొందించిన రాష్ట్రం?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ



1. భారతదేశంలో అతి స్వల్పకాలం అమల్లో ఉన్న బ్రిటిష్ రాజ్యాంగ చట్టం ఏది?
1) భారత కౌన్సిల్ చట్టం - 1861
2) భారత కౌన్సిల్ చట్టం - 1892
3) భారత కౌన్సిల్ చట్టం - 1909
4) భారత కౌన్సిల్ చట్టం - 1919

2. కింది వాటిలో ఏది భారత ప్రభుత్వ చట్టం 1935 లక్షణం కాదు?
1) కేంద్ర, ప్రావిన్స్‌ల స్థాయిలో ద్వంద్వ పాలన
2) ద్విసభా శాసనసభ
3) ప్రావిన్స్‌లకు స్వయం ప్రతిపత్తి
4) అఖిల భారత ఫెడరేషన్

3. భారత ప్రభుత్వ చట్టం -1935 ద్వారా ప్రతిపాదించిన సమాఖ్యలో రాజ సంస్థానాలను చేర్చడం వెనుక బ్రిటిష్ వారి ఉద్దేశం?
1) రాజ సంస్థానాలపై ప్రత్యక్ష రాజకీయ, పాలనా నియంత్రణ చేపట్టడం
2) వలస రాజ్యంలో రాజులను కంపెనీ పాలనలో చేర్చటం
3) అంతిమంగా బ్రిటిష్ వారు రాజ సంస్థానాల రాజకీయ పాలన అంశాలను స్వాధీన పరచుకోవడం
4) వలస సామ్రాజ్య సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జాతీయ నాయకులను అణచివేయడానికి రాజులను ఉపయోగించుకోవడం.

4. పార్లమెంట్ ఉభయసభల ఉమ్మడి సమావేశం జరపమని కేంద్ర మంత్రిమండలి రాష్ట్రపతిని కోరితే తన విచక్షణాధికారాల్లో భాగంగా ఉమ్మడి సమావేశానికి పిలవకపోతే ..
1) మంత్రి మండలి మరొకసారి ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేయమని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయవచ్చు
2) ఉభయ సభలు మళ్లీ విడివిడిగా బిల్లును ఆమోదించవచ్చు
3) ఆ బిల్లు అంతటితో సమాప్తం అవుతుంది
4) రాష్ట్రపతికి అలాంటి అధికారం లేదు.

5. ఏ బ్రిటీష్ ఇండియా చట్టం ద్వారా వైస్రాయ్ కార్యనిర్వాహక మండలిని పోర్ట్‌ఫోలియో లేదా శాఖల వ్యవస్థతో మార్చు చేసి వైస్రాయ్ ఆధిపత్యాన్ని బలపర్చింది. కార్పొరేట్ పని విధానం కోసం
1) భారత కౌన్సిల్ చట్టం 1861
2) భారత కౌన్సిల్ చట్టం 1858
3) భారత కౌన్సిల్ చట్టం 1892
4) భారత కౌన్సిల్ చట్టం 1909

6. చార్టర్ చట్టం 1833లో పొందుపరచని అంశం ఏది?
1) తూర్పు ఇండియా కంపెనీ వ్యాపార కార్యకలాపాలు రద్దు కావాలి
2) అత్యున్నత అధికారంలో మార్పులు జరిగిన గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ కౌన్సిల్‌గా మారాలి
3) గవర్నర్ జనరల్ కౌన్సిల్‌కు అన్ని శాసన అధికారాలు కల్పించడం
4) ఒక భారతీయుడిని న్యాయ సభ్యుడిగా గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో నియమించాలి

7. కింది వివరణలు పరిశీలించండి?
భారత ప్రభుత్వ చట్టం 1935లోని కొన్ని ముఖ్యాంశాలు
ఎ) గవర్నర్ ప్రావిన్సుల్లో ద్వంద్వ ప్రభుత్వం రద్దు
బి) శాసనచర్యను వీటో చేయగల గవర్నర్ అధికారం, తామే శాసనం చేసే అధికారం
సి) మత ప్రాతిపదికన ప్రాతినిధ్య సూత్రాన్ని రద్దు చేయడం
పై వివరణల్లో ఏది సరి అయినది?
1) ఎ 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

8. మాంటేంగ్ చేమ్స్‌ఫర్డ్ నివేదిక దేన్ని ఏర్పాటు చేసింది?
1) భారత కౌన్సిల్ చట్టం 1909
2) భారత ప్రభుత్వ చట్టం 1919
3) భారత ప్రభుత్వ చట్టం 1935
4) భారత ప్రభుత్వ చట్టం 1947

9. కింది వాటిలో భారత ప్రభుత్వ చట్టం 1935లో పొందుపరిచినవి?
ఎ) ప్రావిన్స్‌ల స్వతంత్ర ప్రతిపత్తి
బి) ఫెడరల్ కోర్టు ఏర్పాటు
సి) కేంద్రంలో అఖిల భారత సమాఖ్య
పై వివరణలో ఏదీ/ఏవీ సరైనవి?
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

10. కింది వివరణలు పరిశీలించండి?
ఎ) భారతదేశంలో వ్యాపారంపై ఈస్ట్ ఇండియా కంపెనీ గుత్యాధిపత్యాన్ని చార్టర్ చట్టం 1853 రద్దు చేసింది
బి) భారత ప్రభుత్వ చట్టం 1858 ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం తూర్పు ఇండియా కంపెనీని రద్దు చేసి, భారత దేశ పాలన బాధ్యతను తానే ప్రత్యక్షంగా స్వీకరించింది
కింది వాటిలో సరైంది ఏది?
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

11. కింది వివరణలను పరిశీలించండి?
ఎ) రాబర్ట్ క్లైవ్ మొట్టమొదటి బెంగాల్ గవర్నర్ జనరల్
బి) విలియం బెంటింగ్ మొట్టమొదటి భారత గవర్నర్ జనరల్
పై వివరణల్లో ఏది సరైంది?
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఏదీకాదు

12. భారత ప్రభుత్వ చట్టం 1935లో పొందుపరిచిన 'ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్' 1950లో భారత రాజ్యాంగంలో ఏ విధంగా పొందు పరిచారు?
1) ప్రాథమిక హక్కులు
2) రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు
3) రాష్ట్ర కార్యనిర్వహణాధికార విస్తృతి
4) భారత ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ

13. భారత రాజ్యాంగంలో కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికారాల పంపిణీకి గల ఆధారమైన పథకం ఏది?
1) మార్లే- మింటో సంస్కరణలు - 1909
2) మాంటేగ్ ఛేమ్స్‌ఫర్డ్ చట్టం -1919
3) భారత ప్రభుత్వ చట్టం - 1935
4) భారత స్వాతంత్ర్య చట్టం -1947

14. భారత ప్రభుత్వ చట్టం 1919 ప్రధాన లక్షణం ఏది?
ఎ) ప్రావిన్స్‌ల కార్యనిర్వాహక ప్రభుత్వంలో ద్వంద్వ పాలన ఏర్పాటు
బి) ముస్లింలకు మత ప్రాతిపదికన ప్రత్యేక నియోజకవర్గాల ఏర్పాటు
సి) ప్రావిన్స్‌లకు కేంద్రం శాసనాధికారాల సంక్రమణ
కింది వాటిలో సరైన జవాబు గుర్తించండి.
1) ఎ 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

15. భారత రాజ్యాంగ ముసాయిదాను తయారు చేసిన రాజ్యాంగ సభ సభ్యులు ఎవరు?
1) బ్రిటిష్ పార్లమెంట్ ద్వారా నామినేట్ అయ్యారు
2) గవర్నర్ జనరల్ ద్వారా నామినేట్ అయ్యారు
3) వివిధ ప్రావిన్స్‌ల నుంచి శాసన సభలకు ఎన్నికైన వారు
4) భారత జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల ద్వారా ఎన్నికైనవారు.

16. 1946 ఏర్పడిన అంతర్ కేబినేట్‌కి ఎవరు అధ్యక్షత వహిస్తారు?
1) రాజేంద్ర ప్రసాద్
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) సర్దార్ వల్లభాయ్ పటేల్
4) రాజగోపాలచారి

17. కింది వివరణల్లో ఏది సరైనది?
1) 1946లో భారత రాజ్యాంగ నిర్మాణ సభ ప్రావిన్స్‌ల అసెంబ్లీలతో ఎన్నుకోబడింది
2) జవహర్‌లాల్ నెహ్రూ ఎం.ఎ. జిన్నా, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత రాజ్యాంగ నిర్మాణ సభలో సభ్యులుగా ఉన్నారు.
3) రాజ్యాంగ నిర్మాణ సభ మొదటి సమావేశం జనవరి 1947లో జరిగింది
4) భారత రాజ్యాంగం 1947 జనవరి 26న ఆమోదం పొందింది

18. కింది వారిలో ఎవరు రాజ్యాంగ నిర్మాణ సభలో యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ చైర్మన్‌గా ఉన్నారు?
1) బి.ఆర్ అంబేద్కర్
2) జె.బి. కృపలానీ
3) జవహర్‌లాల్ నెహ్రూ
4) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

19. 1979లో పార్టీ ఫిరాయింపు చట్టాన్ని రూపొందించిన రాష్ట్రం?
1) కేరళ 2) జమ్మూకశ్మీర్
3) పశ్చిమ బెంగాల్ 4) తమిళనాడు

20. ఏ షెడ్యూల్‌లో పార్టీ ఫిరాయింపు చట్టం నిబంధనలు పొందుపరిచి ఉన్నాయి?
1) రెండో షెడ్యూల్
2) ఐదో షెడ్యూల్
3) ఎనిమిదో షెడ్యూల్
4) పదో షెడ్యూల్

21. కింది వాటిలో ఏది భారత రాజ్యాంగంలోని నాలుగో షెడ్యూల్‌కి చెందినది?
1) కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీల జాబితా
2) భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన భాషలు
3) గిరిజన ప్రాంతాల పాలనకు సంబంధించిన నిబంధనలు
4) రాజ్యసభ సీట్లను రాష్ట్రాల వారిగా కేటాయింపు

22. భారత యూనియన్‌లో ఒక కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్‌ను సవరించవలసి ఉంటుంది?
1) ఒకటో 2) రెండో
3) మూడో 4) నాలుగో

23. భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్‌లో రాష్ట్రాల పేర్లు, వాటి భూభాగాల జాబితాను పొందుపరిచారు?
1) ఒకటో 2) రెండో
3) మూడో 4) నాలుగో

24. భారత రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌ను ఏ సవరణ ద్వారా చేర్చారు?
1) మొదటి సవరణ
2) ఎనిమిదో సవరణ
3) తొమ్మిదో సవరణ
4) 42వ సవరణ

25. షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ కుల అధికారాలకు సంబంధించిన అధికరణ?
1) 338 ఎ బి) 340
సి) 339 బి డి) 340 ఎ
1) కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార పంపిణీల గురించి వివరిస్తుంది
2) రాజ్యాంగంలోని భాషల జాబితాని పొందుపరుస్తుంది
3) ఆదివాసీ ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన అంశాలను పొందు పరుస్తుంది
4) రాజ్యసభ సీట్ల కేటాయింపు గురించి తెలుపుతుంది

26. కింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్‌లో నాలుగు భాషలను కలిపి మొత్తం భాషల సంఖ్యను 22కి పెంచారు?
1) 90వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 91వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 92వ రాజ్యాంగ సవరణ చట్టం
4) 93వ రాజ్యాంగ సవరణ చట్టం

27. అనేక రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలన, నియంత్రణ గురించి భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్ తెలుపుతుంది?
1) మూడో షెడ్యూల్
2) ఐదో షెడ్యూల్
3) ఏడో షెడ్యూల్
4) తొమ్మిదో షెడ్యూల్

28. కింది వాటిలో దేని ఆధారంగా భారత రాజ్యాంగాన్ని సమాఖ్య అని నిర్ణయించవచ్చు?
1) లిఖిత, దృఢ రాజ్యాంగం
2) స్వతంత్ర న్యాయవ్యవస్థ
3) అవశిష్ట అధికారాలు కేంద్రానికి కల్పించడం
4) కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ

29. భారత రాజ్యాంగం మౌలిక స్వరూప సిద్ధాంతం అంటే?
1) రాజ్యాంగంలోని కొన్ని లక్షణాలు చాలా అవసరమైనవి. కాబట్టి వాటికి భంగం కలిగించకూడదు
2) ప్రాథమిక హక్కులను తగ్గించకూడదు, తొలగించకూడదు
3) రాజ్యాంగ ప్రకరణ 368 అవసరానికి మినహా సవరణ చేయరాదు
4) రాజ్యాంగ ప్రవేశికను సవరణ చేయరాదు. ఎందుకంటే ఇది రాజ్యాంగంలో భాగం కాదు, అది నిజ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది

30. జాబితా-1ని జాబితా 2లో ఇచ్చిన సంకేతాల ఆధారంగా సరిగా జతపరచండి?

| రాజ్యాంగ లక్షణాలు | పొందిన దేశం |
|---|---|
| 1) ప్రాథమిక హక్కు | 1) యూ.కె. |
| 2) పార్లమెంటరీ వ్యవస్థ | 2) యూ.ఎస్.ఏ |
| 3) అత్యవసర పరిస్థితి | 3) ఐర్లాండ్ |
| 4) రాజ్య విధాన అదేశిక సూత్రాలు | 4) జర్మన్ రీచ్ |
| | 5) కెనడా |

1) ఎ-2, బి-4, సి-5, డి-1
2) ఎ-5, బి-1, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-1, బి-2, సి-4, డి-3

31. ఏ అంశాలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ చేపడితే దాన్ని సగం కంటే ఎక్కువ రాష్ట్రాలు ఆమోదిస్తే కానీ చట్ట రూపం దాల్చదు?
ఎ) రాష్ట్రపతి ఎన్నికలు
బి) పార్లమెంట్‌లో రాష్ట్రాల ప్రాతినిధ్యం
సి) ఏడో షెడ్యూల్‌లోని ఏదైన అంశం
డి) రాష్ట్రాల్లో విధాన మండలి రద్దు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) ఎ, సి, డి 4) బి, సి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-1 | 3-4 | 4-1 |
| 5-1 | 6-4 | 7-2 | 8-2 |
| 9-4 | 10-2 | 11-2 | 12-2 |
| 13-3 | 14-3 | 15-3 | 16-2 |
| 17-1 | 18-3 | 19-3 | 20-4 |
| 21-4 | 22-1 | 23-1 | 24-1 |
| 25-1 | 26-3 | 27-2 | 28-4 |
| 29-1 | 30-3 | 31-1 | |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో